ఒకటి నుంచి ప్రజాపాలన వారోత్సవాలు

- అనంతరం 'స్థానిక' ఎన్నికలు
- గిగ్ వర్కర్ల బిల్లుకు కేబినెట్ ఆమోదం
- సౌదీ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
- మంత్రిమండలి నిర్ణయాలు

రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడిస్తున్న సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ ఒకటి నుంచి తొమ్మిది వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలతోపాటు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై మంత్రివర్గం సమీక్షించింది. సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతులకు మంత్రిమండలి నివాళు లర్పించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గిగ్ వర్కర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చట్టంలో సౌలభ్యం ఉందని కార్మిక శాఖ మంత్రి వివేక్ తెలిపారు.

నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో రవాణా, డెలివరీ, గృహ సేవలు, లాజిస్టిక్స్ తదితర విభాగాల్లో నాలుగు లక్షల మంది గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులు పనిచేస్తున్నారు. రోజుకు పది నుంచి 12 గంటలు, వారానికి ఏడు రోజులు పనిచేస్తున్నా వారికి ఉద్యోగ భద్రత, బీమా, బేరసారాల శక్తి వంటివి ఇప్పటిదాకా లేవు. ఆన్‌లైన్ వ్యాపార నిర్వాహకులు ఇచ్చే కమీషన్లలో స్పష్టత లేకపోవడం, స్థిరమైన ఆదాయం కల్పించకపోవడం, యాప్‌ల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, గిగ్ కార్మికులకు చెల్లింపులు చేయడం, రేటింగ్‌లు ఇవ్వడం వంటి విషయాల్లో చట్టబద్ధంగా ఎలాంటి నియమ నిబంధనలూ లేవు. దీంతో, గిగ్ కార్మికులు తాము చేస్తున్న శ్రమకు తగ్గ ప్రయోజనాన్ని పొందలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో వారి సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర సర్కారు భావించిన విషయం విదితమే. అందులో భాగంగానే ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదించింది.

మంత్రిమండలి నిర్ణయాలు

1 అందెశ్రీ కుమారుడు దత్తసాయికి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం. అందెశ్రీ స్మృతివనం ఏర్పాటు. పాఠ్యపుస్తకాల్లో జయజయహే తెలంగాణ గేయం ముద్రణకు కేబినెట్ ఆమోదం.

2 బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీపరంగా ఇస్తూ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

3 ఎస్సారెస్పి స్టేజ్-2 కాలువకు రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరు నామకరణం చేసేందుకు అనుమతి.

4 ఒఆర్ఆర్ లోపల కంపెనీల భూములను మినీ యూజ్ జోన్లుగా చేసి ప్రభుత్వానికి ఫీజు చెల్లించాలని నిర్ణయం

5 డిసెంబర్ ఒకటి నుంచి ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలి డిసెంబర్ 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలి

ముఖ్యాంశాలు

1 గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమల్లోకి వస్తే గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు ఏర్పాటు అవుతుంది. దీంతో, వారికి చట్టబద్ధ గుర్తింపు లభిస్తుంది.

2 ఆ బోర్డులో 20 మంది సభ్యులతో కూడిన కమిటీకి కార్మిక శాఖ మంత్రి చైర్మన్‌గా ఉంటారు. ఆ కమిటీలో ప్రభుత్వ అధికారులు, ప్లాట్‌ఫామ్ కంపెనీల నిర్వాహకులు, కార్మికులు, పౌర సమాజ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు ఉంటారు. వారు మూడేళ్ల విధుల్లో ఉంటారు.

3 గిగ్ కార్మికులు బోర్డులో స్వయంగా నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ సంస్థల నిర్వాహకులు కూడా 60 రోజుల్లోపు కార్మికుల డేటాను బోర్డుకు అందించాలి. అగ్రిగేటర్లు 45 రోజుల్లోపు నమోదు చేసుకోవాలి.

4 రిజిస్ట్రేషన్ హక్కు, సంక్షేమ పథకాలకు అవకాశం, సురక్షితమైన పని పరిస్థితులను కలిపించే హక్కు. చెల్లింపులు, తగ్గింపులు, రేటింగ్‌లు, యాప్‌ల పారదర్శకతపై పర్యవేక్షణ ఉంటుంది.

5 ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం అగ్రిగేటర్ చెల్లింపులపై విధించే సెస్, ప్రభుత్వ గ్రాంట్లు, సిఎస్ఆర్ విరాళాలు, వ్యక్తిగత సహకారం ద్వారా వచ్చిన ఆదాయాన్ని గిగ్ వర్కర్ల సంక్షేమానికి ఉపయోగిస్తారు.

6 ఆన్‌లైన్ వ్యాపార నిర్వహణా సంస్థల అసైన్‌మెంట్లు, రేటింగ్‌లను యాప్‌లు ఎలా ప్రభావితం చేస్తాయి. ఆదాయాలను ప్రభావితం చేసే ఏదైనా నిర్ణయం కార్మికునికి అర్థమయ్యే భాషలో తప్పనిసరిగా తెలియజేయాలి.

7 ఒప్పంద మార్పులకు సంబంధించి గిగ్ కార్మికులకు 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి. దుష్ప్రవర్తన మినహా తొలగింపునకు ఏడు రోజుల ముందు నోటీసు అందించాలి.

8 గిగ్‌కార్మికులు-యాజమాన్యాల మధ్య తలెత్తే వివాదాలు, ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రభుత్వం అధికారిని నియమిస్తుంది. ఒక సంస్థలో వంద మందికిపైగా కార్మికులుంటే డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారితో కూడిన అప్పిలేట్ యంత్రాంగం పర్యవేక్షిస్తుంది.

9 సంక్షేమ రుసుము సహకారాల సాంకేతికత ఆధారిత ట్రాకింగ్. పారదర్శకత కోసం డిజిటల్ వెల్ఫేర్ ఫీజు వెరిఫికేషన్ సిస్టమ్ ఉంటుంది.

10 సంక్షేమ రుసుము చెల్లించకపోతే జరిమానాలను బోర్డు విధిస్తుంది. మొదట నేరం రుజువైతే మొదటసారి రూ.50 వేలు, రెండోసారి నేరం రుజువైతే లక్ష రూపాయలు, మూడోసారి నేరం రుజువైతే రూ.1.50 లక్షలు, ఆ తర్వాత కూడా రుసుం చెల్లింపుల్లో నేరాలకు పాల్పడితే ఆయా సంస్థల నుంచి ఐదు రెట్ల బకాయిలను వసూలు చేస్తారు.

ఇతర రాష్ట్రాలతో పోలిక

1 రాజస్థాన్ ప్రభుత్వం 2023లో చట్టాన్ని ఆమోదించింది. కానీ, ఇంకా నియమనిబంధనలు రూపొందించకపోవడంతో నిలిచిపోయింది.

2 కర్ణాటక ప్రభుత్వం ఆర్డినెన్స్ నోటిఫై చేసింది. అసెంబ్లీ ఆమోదం పొందింది. నియమాలను రూపొందించడానికి వర్కింగ్ గ్రూప్, సంక్షేమ నిధిలో సిఎస్ఆర్ నిధులను చేర్చలేదు.

3 తమిళనాడులో గిగ్ కార్మికులు సాధారణ అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలోకి వస్తారు. ఆ రాష్ట్రంలో ప్రత్యేక గిగ్ వర్కర్ చట్టం లేదు.

తెలంగాణలో గిగ్ కార్మికుల సంక్షేమ చట్టం వస్తే వ్యూహాత్మక ప్రయోజనాలు చేకూరనున్నాయి. జాతీయ స్థాయిలో తెలంగాణ గిగ్ వర్కర్లకు ప్రత్యేకత దక్కనుంది. వారి సామాజిక రక్షణకు భరోసానిస్తుంది. కార్మిక సంబంధాలను బలోపేతం చేస్తుంది, ప్లాట్‌ఫామ్-కార్మికుల వివాదాలను తగ్గిస్తుంది. ఫార్మలైజేషన్ డేటా ఆధారిత విధాన రూపకల్పనను మెరుగుపరుస్తుంది. ఈ నేపథ్యంలో అందువల్ల 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ మరియు వెల్ఫేర్) చట్టం-2025'పై ముసాయిదా బిల్లును కేబినెట్ ఆమోదించింది. రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మీడియా సమావేశంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

సౌదీ బస్సు దుర్ఘటనపై సిఎం దిగ్భ్రాంతి

- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సిఎస్‌కు ఆదేశం
- న్యూఢిల్లీ, హైదరాబాద్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు
- మంత్రులు, ఇతర ప్రముఖుల సంతాపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సౌదీ అరేబియాలో భారతీయ యాత్రికులతో ఉన్న బస్సు ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించాలని సిఎస్, డిజిపిని ఆదేశించారు. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబసీ అధికారులతో మాట్లాడాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలకు రంగంలోకి దిగాలని సూచించారు. ఢిల్లీలో ఉన్న కోఆర్డినేషన్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను సిఎస్ అప్రమత్తం చేశారు. ప్రమాదంలో మన రాష్ట్రానికి చెందిన వారు ఎంత మంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని ఆదేశించారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగు సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. (ఫోన్ నెంబర్లు 79979 59754, 99129 19545) న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిన అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. న్యూఢిల్లీలోని కాంటాక్ట్ నంబర్లు..... 1).వందన, పీఎస్ టూ రెసిడెంట్ కమిషనర్, లైజన్ హెడ్- 98719 99044, సీహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్- 99583 22143, రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్- 96437 23157

బాధితులను ఆదుకుంటాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బస్సు దుర్ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబ బంధువులను సోమవారం విద్యానగర్‌లోని వారి నివాసంలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మృతుల బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాల ఆదుకుంటుందని అన్నారు.

డిప్యూటీ సిఎం భట్టి సంతాపం

సౌది బస్సు దుర్ఘటనపె డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సంతాపం ప్రకటించారు. బాదిత కుటుంబాలకు అన్ని రకాల సాయం అందిస్తామని అన్నారు. మంత్రులు దనసరి అనసూయ సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మన్‌కుమార్, ఇతర ప్రముఖులు మృతుల కుటుంబాలకు తమ ప్రగాడ సానుభూతి తెలిపారు.

పోషకాహార లోపరహిత తెలంగాణే లక్ష్యం

- అంగన్‌వాడీ కేంద్రాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బలోపేతం
- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని పేద పిల్లలకు బలమైన ఆహారం అందించి, పోషకాహార లోపాన్ని అధిగమించి పోషకాహార లోపరహిత తెలంగాణను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని, అంగన్‌వాడీ టీచర్లు వారిని సొంత పిల్లల్లా చూసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతిరోజూ 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ములుగు జిల్లాలో పేదరికం అధికంగా ఉండటంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడి నుండే మొదలుపెట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, టీచర్లకు చీరలు పంపిణీ చేయడంతోపాటు వేతనాలు పెంచారని అన్నారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, టీచర్లు తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందితే వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని కోరారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లల ఆస్తులను జప్తు చేసి తల్లిదండ్రుల పేరు మీదకు మార్పిడి చేస్తామని హెచ్చరించారు. బాలల హక్కుల పరిరక్షణతోపాటు బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఎ పివో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యుఒ తుల రవి, సిడిపివో శిరీష, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి లేకుండానే వ్యాపారం

- డబ్ల్యుకామర్స్ కోఫౌండర్ శ్రీధర్ వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకుని చిరు వ్యాపారులు, వ్యక్తులు ఎవరైనా వ్యాపారం ప్రారంభించవచ్చని డబ్ల్యుకామర్స్ కో-ఫౌండర్, సిఒఒ శ్రీధర్ శ్రీరామనేని వెల్లడించారు. సరుకులు నిల్వ చేయాల్సిన అవసరం లేదని, పైసా పెట్టుబడి లేకుండానే వ్యాపారం చేయవచ్చన్నారు. డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫామ్ డబ్ల్యుకామర్స్. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్ వంటి వేదికలపై విక్రేతల పేరుతో కంపెనీ ఒక ఆన్‌లైన్ స్టోర్‌ను క్రియేట్ చేస్తుందన్నారు. సోషల్ మీడియాలో ఈ ఆన్‌లైన్ స్టోర్‌కు సంబంధించిన లింక్ లేదా క్యూఆర్ కోడ్‌ను పోస్ట్ చేయడం, లేదా బంధువులు, స్నేహితులకు షేర్ చేయడం ద్వారా కంపెనీ ఆఫర్ చేసే ఉత్పత్తులను ఎవరు కొనుగోలు చేసినా.. విక్రేతకు 20-40 శాతం లాభం వస్తుందన్నారు. డెలివరీ బాధ్యతలను తమ సంస్థ తీసుకుంటుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 22,000లకుపైగా యాక్టివ్ ఆన్‌లైన్ స్టోర్స్ ఉన్నాయని డబ్ల్యుకామర్స్ శ్రీధర్ పేర్కొన్నారు. కిరాణా వర్తకులు కూడా డబ్ల్యుకామర్స్ ప్లాట్‌ఫాంలో లభించే ఉత్పత్తులను విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం ఆర్జించవచ్చన్నారు. ప్రస్తుత తరుణంలో ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణులకు పెట్టుబడి లేని వ్యాపారానికి ఇది చక్కని వేదికన్నారు.

యూనియన్లను బలహీనపరచేలా ప్రభుత్వాల విధానాలు

- కార్మిక హక్కుల కోసం ఎపిరాక్ యూనియన్ 16 ఏళ్ల చిరస్మరణీయ పోరాటం
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

ప్రజాశక్తి - హైదరాబాదవ్ బ్యూరో

స్వకుల వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకమేనని, కుల మతాంతర వివాహాలు చట్టబద్ధమైనని, వివాహమనేది సహజీవన ఒప్పందమని ప్రభుత్వం, పౌరసమాజం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అప్పనపల్లి వైట్ హౌజ్ కన్వెన్షన్ హాల్‌లో బెంగాల్‌కు చెందిన అనురూపకు తెలంగాణ మహబూబ్‌నగర్ కు చెందిన ముకేశ్ రాజుతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆదర్శ వివాహం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. నేటి యువతరం కులం కంటే గుణం గొప్పదై, మతం కంటే మానవత్వం గొప్పదై ఆలోచించాలని చెప్పారు. భారతదేశం ఆధునికత వైపు అడుగులు వేయాలని, ఆదర్శ వివాహాలు చేసుకున్న వారు సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు.పర్మినెంట్ ఉద్యోగాల తగ్గింపు, స్టైఫెండ్ వర్కర్ వ్యవస్థ, యూనియన్‌లపై నియంత్రణ, పరిశ్రమల్లో వేగంగా మారుతున్న పరిస్థితులపై కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఎపిరాక్ పరిశ్రమ యూనియన్ 16వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, కంపెనీ గౌరవాధ్యక్షులు చుక్కరాములు ముందుగా పరిశ్రమ ముందు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 ఏండ్లుగా కార్మికుల వేతనాలు, సౌకర్యాలు, హక్కుల సాధనలో ముందంజలో ఉండటం యూనియన్ శక్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవం నిర్వహించడం యూనియన్ ఐక్యతకు నిదర్శనమన్నారు. సీఐటీయూ మార్గదర్శకాలు, నియమ నిబంధనలను పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఎపిరాక్ యూనియన్‌ను అభినందించారు. ప్రస్తుతం పరిశ్రమల్లో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, పర్మినెంట్ కార్మికులను తగ్గించి ఉత్పత్తిని వేరే మార్గాల్లో నడపాలనే యాజమాన్య ధోరణి పెరుగుతోందని తెలిపారు. జెండర్ డైవర్సిటీ పేరుతో మహిళా కార్మికులను నియమిస్తున్నా వారికి భద్రత, రవాణా, ప్రత్యేక సౌకర్యాలపై ప్రభుత్వాలు బాధ్యత వహించకపోవడం ఆందోళనకరమన్నారు. వేతన కార్మికుల స్థానంలో స్టైఫండ్ వర్కర్లను నియమించడం, యూనియన్‌లను అడ్డుకోవడం యాజమాన్యాల కొత్త వ్యూహమన్నారు. పాలసీ నిర్ణయాల్లో ద్వైపాక్షిక చర్చలకు ప్రభుత్వం విలువివ్వకపోవడం, అంతర్జాతీయ కార్మిక సంస్థ సూత్రాలను పాటించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. 2015 తర్వాత ద్వైపాక్షిక చర్చలే జరగలేదని, సమిష్టి బేరసార హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలు, బహిరంగంగానే జరుగుతున్నాయని చెప్పారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. జులై 9న దేశవ్యాప్తంగా జరిగిన సమ్మె కేంద్ర ప్రభుత్వాన్ని ఆలోచనలో పడేసిందని గుర్తుచేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రతి పరిశ్రమలో ఎపిరాక్ యూనియన్‌ను ఆదర్శంగా తీసుకుని బలమైన యూనియన్ అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా హక్కుల కోసం పోరాడితేనే పరిష్కారం సాధ్యమని, యూనియన్ నాయకత్వం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

యూనియన్ మరింత దఢంగా, ఐక్యంగా ఉండాలి పాలడుగు భాస్కర్

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం యాజమాన్యం లాభాల పేరుతో కార్మికులను కష్టాల్లో నెట్టేస్తోందని విమర్శించారు. ఎపిరాక్ యూనియన్ 16 ఏండ్లుగా పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకుని ముందుకు సాగడం సిఐటియు విధానాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. అగ్రిమెంట్లు సాధించినా, సౌకర్యాలు ఉన్నా కార్మికులపై దాడులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్య అన్యాయాలను అడ్డుకోవాలంటే యూనియన్ మరింత దృఢంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కార్మిక హక్కులను బలహీనపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం : ఎస్ వీరయ్య

కార్మికుల హక్కులను బలహీనపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య తెలిపారు. అక్టోబర్‌లో విడుదల చేసిన శ్రమశక్తి నీతి-2025 రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమ గౌరవం వంటి విలువలకు విరుద్ధమన్నారు. కోట్లాది కార్మికుల జీవితాలపై ప్రభావం చూపే ఈ కీలక విధానాన్ని యూనియన్లతో చర్చించకుండానే అమలు చేయడం అప్రజాస్వామికమన్నారు. కొత్త పాలసీ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులపై యజమానుల పట్టు మరింత పెంచి, వేతన భద్రత, పని గంటల నియంత్రణ, రక్షణా చర్యలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించడమే ఈ విధానం అసలు ఉద్దేశమని చెప్పారు. దేశ నిర్మాణానికి వెన్నెముకైన కార్మిక వర్గాన్ని కార్పొరేట్ లాభాల కోసం త్యాగం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ వ్యవస్థాపకులు భాస్కర్, బివి సత్యనారాయణ, యూనియన్ ప్రధాన కార్యదర్శి మణికంఠ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు జె చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి జి శ్రీనివాసులు, కోశాధికారి పి గణేష్, ఎపిరాక్ పరిశ్రమ యూనియన్ ఆఫీస్ బేరర్లు, కార్మికులు పాల్గొన్నారు.

విశాఖ-కొల్లం మధ్య 20 ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో విశాఖపట్నం-కేరళలోని కొల్లం మధ్య 20 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మంగళవారం నుంచి జనవరి 21 వరకు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయని తెలియజేసింది. ఈనెల 18 నుంచి ప్రతి మంగళవారం విశాఖ-కొల్లం(08539), ప్రతి బుధవాం కొల్లం-విశాఖపట్నం(08540) రైళ్లు రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, రేణిగుంట మీదుగా నడుస్తాయి. 2 ఎసి, 3 ఎసి, స్లీపర్ బోగీలతోపాటు ప్రత్యేక రైళ్లను నడపున్నట్టు దక్షిణమధ్య రైల్వే పేర్కొంది. ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కూడా ఉందనీ, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

ఎల్‌జి ఎలక్ట్రానిక్స్‌కు తగ్గిన లాభాలు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ నికర లాభాలు 27.3 శాతం తగ్గి రూ.389 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.536 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,263 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో 0.7 శాతం తగ్గి రూ.6,174 కోట్లుగా నమోదయ్యింది. గడిచిన త్రైమాసికంలో ఫారెక్స్ హెచ్చు, తగ్గులకు తోడు కొన్ని స్థూల ఆర్థిక సమస్యలు సహా సుంకాలు ఇతర అంశాలు ఫలితాలపై ప్రభావం చూపాయని ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ఎండి హాంగ్ జు జియాన్ పేర్కొన్నారు.

చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలి

- అందరికీ వర్తింపజేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు రుణమాఫీ చేయాలని, దాన్ని అందరికీ వర్తింపజేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. వారి ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని 2024 సెప్టెంబర్ తొమ్మిదో తేదీన ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత బడ్జెట్ నుంచి రు.33 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. అయితే, లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామనీ, లక్షకుపైగా రుణమున్న వారు ఆపై మొత్తాన్ని జులైలోగా చెల్లిస్తేనే వారికి రుణమాఫీ అవుతుందని అధికారులు చెప్పడంతో చాలామంది అప్పు తెచ్చి రుణం చెల్లించారని గుర్తుచేశారు. కానీ, నేటికీ రుణమాఫీ జరగలేదని ప్రస్తావించారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు పెరగడంతో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. 2017 ఏప్రిల్ ఒకటో తేదీ కంటే ముందు, 2024 మార్చి 31 తర్వాత తీసుకున్న రుణానికి మాఫీ వర్తించకపోవడంతో నేతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. బ్యాంకు రుణమే తప్ప, ఇతర కో-ఆపరేటీవ్ రుణాలకు ఇది వర్తించడం లేదని తెలిపారు. డాక్యుమెంట్లు, తదితర షరతులతో గతంలో ప్రకటించిన అర్హుల జాబితాను కుదించారనీ, వేలాది దరఖాస్తులు తిరస్కరించారని పేర్కొన్నారు. రుణ గ్రహీతల సంఖ్య 32,476 ఉండగా ప్రభుత్వం రుణమాఫీ కోసం కేవలం రూ.33కోట్లు కేటాయించిందనీ, ఒక్కో లబ్దిదారులకు సగటున కేవలం రూ.10,200మాత్రమే రుణమాఫీ అవుతుందని తెలిపారు. ఈ నిబంధనలను ఎత్తేయాలని కోరారు. రుణమాఫీ కోసం రు.48 కోట్లు వెంటనే విడుదల చేయాలనీ, సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో రూ.5 లక్షల కొత్తరుణం ఇవ్వాలనీ, చేనేత భరోసా పథకంలో జియోటాగ్ ఉన్న చేనేత కార్మికుడికి నెలకు రు.2వేలు, అనుబంధ కార్మికులకు ఇద్దరికి కలిపి రు.1000లు అమలు చేయాలని విన్నవించారు. జియోట్యాగింగ్‌ను నిరంతరంగా కొనసాగించాలని కోరారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, టెస్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్రిఫ్ట్ పథకం ద్వారా మరణించిన నేతన్నలకు బీమా అమలు చేయాలనీ, రూ.ఐదు లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. నేతన్నలకు ఇంటి స్థలంతో పాటు, హౌస్‌కం వర్క్‌షెడ్‌లను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించాలనీ, పేరుకుపోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వారి ఉపాధి కల్పన కోసం ప్రభుత్వ రంగ సంస్థలకు ఏకరూప దుస్తులను అందించాలనీ, గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్టుగా చేనేత చీర, ధోవతి, లుంగీ అందించాలని కోరారు. ఊట నీరు వచ్చిన ప్రాంతాల్లో స్టాండ్ మగ్గాలతో పాటు హౌస్ కం వర్క్ షెడ్‌లను నిర్మించి క్లస్టర్లు ఏర్పాటు చేయాలనీ, నూలు, రంగులు, రసాయనాలపైనా, చేనేత చీరలపైనా జీరో జీఎస్‌టీ చేయాలని డిమాండ్ చేశారు.

The Wealth Company
MUTUAL FUND

ది వెల్త్ ఎంఎఎ నుంచి కొత్త ఎన్ఎఫ్ఒ

- హైబ్రిడ్ మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్ విడుదల

న్యూఢిల్లీ : పాంటోమత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌లో భాగమైన ది వెల్త్ అసెట్ మేనేజ్‌మెంట్ హోల్డింగ్స్ సంస్థ కొత్తగా 'ది వెల్త్ కంపెనీ మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్'ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. పేరుకు తగ్గట్లే కమోడిటీల మేళవింపుతో మల్టీఅసెట్ ఫండ్ పెట్టుబడులను ఈక్విటీలు, డెట్, కమోడిటీల్లో క్రియాశీలకంగా కేటాయిస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఒ) నవంబర్ 19న ప్రారంభమై 2025 డిసెంబర్ 3న ముగుస్తుందని వెల్త్ కంపెనీ మ్యుచువల్ ఫండ్ సిఐఒ అపర్ణ శంకర్ తెలిపారు.

యాదగిరిగుట్లలో స్టోన్ క్రాఫ్ట్ భారీ ప్రాజెక్టు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ రియాల్టీ డెవలపర్ స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ యాదగిరిగుట్టలో 110 ఎకరాల్లో టెంపుల్ టౌన్‌ను ఏర్పాటు చేస్తోన్నట్లు ప్రకటించింది. 90 ఎకరాల్లో ప్రీమియం రెసిడెన్సియల్ ప్లాట్లను ఏర్పాటు చేయడం ద్వారా రూ.500 కోట్లు, 20 ఎకరాల్లో సీనియర్ లివింగ్ ఎన్‌క్లేవ్ ఏర్పాటు ద్వారా రూ.600 కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తోన్నట్లు తెలిపింది. మొత్తం ఆదాయం రూ.1,100 కోట్లుగా అంచనా వేస్తోన్నామని స్టోన్‌గ్రూప్ ఫౌండర్, ఎండి కీర్తి చిలుకురి తెలిపారు. ఆధ్యాత్మికతతో ముడిపడిన ఆధునిక జీవనం కోసం ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశామన్నారు. ముఖ్యంగా సీనియర్ లివింగ్ డిమాండ్ పెరుగుతోందన్నారు.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ - మరియు - జిల్లా ప్రధాన న్యాయస్థానం, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.
ఎం.వి.ఒ.పి.నెం.293/2025
బిట్వీన్ :
అప్పలభక్తుల లీల మరియు వగైరా ...పిటీషనర్స్
మరియు
పొద్దుకూరి సురేష్‌రెడ్డి మరియు వగైరా
...రెస్పాండెంట్స్
పై నెంబరు ఎం.వి.ఒ.పిలో 2వ ప్రతివాది అయిన పనస సైదులు, తండ్రి కాశియ్య, హిందూ, నివాసం : డోరునెం. 7-4-506/38/11, పాండురంగనగర్, అత్తాపూర్, రాజేంద్రనగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం అనువారికి కోర్టు సమన్లు అమలు కానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది.05-12-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల సదరు విషయమై మీకు పరోక్షంగా విచారించి తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
చిక్కా భీమేశ్వరరావు, న్యాయవాది, ఏలూరు, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్.
స్థలం: ఏలూరు
తేది.15-11-2025 సెల్: 9866275184.

నిజామాబాద్‌కు నెదర్లాండ్ కంపెనీ ప్రతినిధి

- పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘం సందర్శన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్వకుల వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకమేనని, కుల మతాంతర వివాహాలు చట్టబద్ధమైనని, వివాహమనేది సహజీవన ఒప్పందమని ప్రభుత్వం, పౌరసమాజం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అప్పనపల్లి వైట్ హౌజ్ కన్వెన్షన్ హాల్‌లో బెంగాల్‌కు చెందిన అనురూపకు తెలంగాణ మహబూబ్‌నగర్‌కు చెందిన ముకేశ్ రాజుతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆదర్శ వివాహం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. నేటి యువతరం కులం కంటే గుణం గొప్పదై, మతం కంటే మానవత్వం గొప్పదై ఆలోచించాలని చెప్పారు. భారతదేశం ఆధునికత వైపు అడుగులు వేయాలని, ఆదర్శ వివాహాలు చేసుకున్న వారు సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు.నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్ గ్రామంలోని జెఎంకె పిఎం పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘాన్ని బెంగళూరుకు చెందిన నెదర్లాండ్స్ కంపెనీ ప్రతినిధి మనోజ్‌కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ.. వృస్తేగన్ స్పైసెస్, సాసెస్ (నెదర్లాండ్స్) కంపెనీ భారతదేశం నుంచి నెదర్లాండ్‌కు ఎగుమతులు చేసి అక్కడి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ కంపెనీలకు పసుపును విలువ ఆధారితంగా చేసి, పౌడర్ చేసి మార్కెటింగ్ చేస్తామని తెలిపారు. ఈ కంపెనీని బయ్యర్ సెల్లర్స్ సమావేశం ద్వారా తెలుసుకుని స్పైసెస్ బోర్డు, టర్మరిక్ బోర్డు ఆఫీసర్ల సలహా మేరకు రైతులే పసుపును ఉత్పత్తి చేసి విలువ ఆధారిత వస్తువుగా తయారు చేస్తున్నారని తెలుసుకుని రైతుల వద్ద కంపెనీ కొనుగోలు చేస్తే బాగుంటుందని కంపెనీ ప్రతినిధిగా ఇక్కడికి వచ్చినట్టు తెలిపారు. ఈ పసుపు పరిశ్రమను చూసిన తర్వాత చాలా ఆనందంగా ఉందని, ఇక్కడి రైతులు కష్టపడి పండించిన పసుపును తమ కంపెనీ కొనుగోలు చేసేలా కంపెనీకి ప్రతిపాదన చేస్తానని చెప్పారు. భవిష్యత్తులో తమ కంపెనీ తరపున రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పండించే పసుపు కొనాలని కంపెనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నాను. తమ సీనియర్ అధికారులను ఈ పరిశ్రమకు తీసుకొచ్చి చూపిస్తానని రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మెన్ తిరుపతిరెడ్డికి తెలిపారు.

CONCORD DRUGS LIMITED

M/s. Concord Drugs Limited (CIN: L24230TG1995PLC020093)
Survey No 249, Brahmanapally Village Hayathnagar Manadal RR District, Pin - 501511, Telangana.

(Extract of Consolidated & Standalone Un-Audited Financial Results for Quarter & Half Ended 30th Sep, 2025)
(All Amount in Rs. Lakhs Unless otherwise stated)

S. No	Particulars	STANDALONE FINANCIAL RESULTS						UN AUDITED CONSOLIDATED FINANCIAL RESULTS					
		Quarterly ended			Half Year ended		Yearly	Quarterly ended			Half Year ended		
		30-Sep-25 (UnAudited)	30-Jun-25 (UnAudited)	30-Sep-24 (Unaudited)	30-Sep-25 (Unaudited)	30-Sep-24 (Unaudited)	31 March 2025 (Audited)	30-Sep-25 (UnAudited)	30-Jun-25 (UnAudited)	30-Sep-24 (Unaudited)	30-Sep-25 (Unaudited)	30-Sep-24 (Unaudited)	31 March 2025 (Audited)
1	Revenue from Operations	1007.52	1338.35	1185.06	2345.87	1820.38	3694.65	1027.85	1360.64	1237.02	2388.49	2406.31	4525.91
2	Profit/ (Loss) before Exceptional item and tax	26.91	15.20	7.37	42.11	10.01	64.13	27.13	15.83	6.57	42.96	10.66	69.14
3	Profit/ (Loss) before tax	26.91	15.20	7.37	42.11	10.01	64.13	27.13	15.83	6.57	42.96	10.66	69.14
4	Profit/ (Loss) for the period	19.39	11.14	5.42	30.53	6.59	29.57	19.24	11.77	4.34	31.00	7.07	33.62
5	Total Comprehensive Income	19.39	11.14	5.42	30.53	6.59	29.57	19.24	11.77	4.34	31.00	7.07	33.62
6	Paid up Capital (of Rs. 10 each)	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00	1,000.00
7	Other Equity	2441.89	2422.50	2388.37	2441.89	2388.37	2411.36	2441.89	2441.89	2388.37	2441.89	2388.37	2411.36
8	a. Earnings per share Basic (in Rs)	0.19	0.11	0.05	0.31	0.07	0.30	0.19	0.12	0.04	0.31	0.07	0.34
9	b. Earnings per share Diluted (in Rs)	0.19	0.11	0.05	0.31	0.07	0.30	0.19	0.12	0.04	0.31	0.07	0.34

Note: 1. The above financial results as reviewed & recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 13-11-2025.
2. The above is an extract of the detailed format of Quarterly filed with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing Obligation and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results is available on Company's website at www.concorddrugs.in (https://concorddrugs.in/investor-relations/) and the stock exchange's website at www.bseindia.com.

Place : Hyderabad
Date : 14-11-2025

For and on behalf of the Board
Sd/- S. Nagi Reddy
Chairman & managing Director
DIN: 01764665

సౌదీ బస్సు ప్రమాదంపై సిపిఎం దిగ్భ్రాంతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సౌదీ అరేబియాలో బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది సజీవ దహనం కావడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. మరణించిన వారికి సంతాపాన్ని ప్రకటించింది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. సోమవారం ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ఘటనలో మరణించిన వారి మృతదేహాలను మన దేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు.

ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్గం దామోదర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్‌లతో కలిసి సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ విద్యామండలి చైర్మన్ పంకజ్ అరోరాను కలిసి వినతిపత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించారనీ, కేంద్ర మంత్రితో జరిగే సమావేశంలో విద్యాహక్కు చట్టాన్ని సవరణ చేయడం ద్వారా లేదా సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్‌పై కేంద్ర ప్రభుత్వం తరపున ఇంప్లీడ్ అయి సరైన వాదనలు వినిపించి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న బి.ఇడి అర్హత కలిగిన సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు త్వరలోనే ఇన్‌సర్వీస్ షార్ట్ టర్మ్ డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టనున్నట్టు ఆరోరా తెలిపినట్టు నాయకులు వెల్లడించారు. దీంతో ఎస్‌జిటిలకు పిఎస్ హెచ్‌ఎంగా పదోన్నతి పొందడానికి మార్గం సుగమమవుతుందని వారు వెల్లడించారు.

ప్రజలతో మమేకం అయ్యి ముందుకు సాగాలి

- బిజెపిని బలహీనపరిచే శక్తులు ఏకం కావాలి
- బిఆర్ఎస్‌తో బిజెపి లోపాయికారి ఒప్పందం
- రష్యా అక్టోబర్ విప్లవం ద్వారా ప్రపంచం అంతా కమ్యూనిస్టు భీజాలు : తమ్మినేని, జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పీడిత ప్రజలతో సిపిఎం శ్రేణులు మమేకం కావాలి. దేశవ్యాప్తంగా బిజెపిని బలహీనపరిచే శక్తులు ఏకం అయ్యేందుకు కృషి చేయాలి. బిజెపితో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో ముందుకు సాగుతున్నది. బీహార్‌లో మతతత్వ ప్రమాదాన్ని ప్రజలకు చెప్పడంలో కాంగ్రెస్‌తోపాటు బిజెపియేతర శక్తులు విఫలం అయ్యాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. రష్యా అక్టోబర్ విప్లవంతో ప్రపంచం అంతా కమ్యూనిస్టు బీజాలు పడ్డాయని తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తిరుమల కన్వెన్షన్ హాల్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ అధ్యక్షతన సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. అవినీతికి పాల్పడటం రాజకీయ నాయకులకు సర్వసాధారణంగా మారిందన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేసి గెలుస్తున్నారని తెలిపారు. విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న నాయకుల పరిస్థితి ఎంత వరకు వచ్చిందంటే ఓట్ల కోసం డబ్బులు ఇచ్చి ఓట్లు వేయలేదన్న కారణంతో ఇండ్లు తిరిగి వసూలు చేసుకోవడం గతంలో ఎక్కడా జరగలేదన్నారు. జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌తో బిజెపి పొత్తులేకపోయినా.. లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. బిజెపిని బలహీనపరిచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి లౌకిక శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను సిపిఎం బలపరిచినా... ఆ పార్టీ విధానాలను ఆమోదించినట్టు కాదన్నారు. మతతత్వంతో ముందుకు వస్తున్న బిజెపిని అడ్డుకోవడానికే కాంగ్రెస్‌కు మద్ధతు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో బిజెపి అనేదే లేదని కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ మాత్రమే ప్రత్యామ్నాయమని, బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ అనడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బిజెపికి దూరంగా బిఆర్ఎస్ వచ్చి లౌకికశక్తులతో కలవాల్సిన అవసరముందని తెలిపారు. బీహార్ శాసనసభ ఎన్నికల్లో బిజెపి దొడ్డిదారిన గెలిచిందన్నారు. మొదటి నుంచి 65 లక్షల ఓట్లను తొలగించిన విషయం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ క్యాంపెయిన్‌లో చెబుతూనే ఉన్నాయని, ప్రతిపక్షాలూ గగ్గోలు పెట్టాయని, అయినా మోడీ పెడచెవిన పెట్టారని అన్నారు. మతం, కులం, ప్రాంతం, డబ్బు ప్రలోభాలతో బిజెపి గెలిచిందన్నారు. మతతత్వాన్ని ఎండగట్టకుండా వాస్తవాలు ప్రజలకు చెప్పకుండా మనం బిజెపిని ఓడించలేమన్నారు. బిజెపిని బలహీన పరిచే శక్తులు దేశంలో పెరుగుతున్నాయని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీని చంపిన ఆర్ఎస్ఎస్‌కు చెందిన గాడ్సేను ఆగస్టు 15న దేశ ప్రధాని మోడీ పొగడటం బిజెపి మతతత్వ విధానాలకు నిదర్శనమన్నారు. బాబ్రీ మసీద్‌ను కూల్చి మతచిచ్చు లేపిందే గాక మధుర, వారణాసిలో మసీదులు ఉన్నాయంటూ వాటిని సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏకపార్టీ విధానం తెచ్చి ప్రజాస్వామ్యాన్ని మంట గలుపుతున్నారని విమర్శించారు. ఎర్రజెండాను చూసి అమెరికా దడుసుకుంటుందన్నారు.

పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా అమెరికా ప్రజలు తిరగబడుతున్నారు : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా అమెరికా ప్రజలు తిరగబడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. నేపాల్, శ్రీలంక వంటి దేశాల్లో కమ్యూనిస్టులు ఎర్రజెండా ఎగురవేశారని అన్నారు. కమ్యూనిస్టు పాలనలో ఉన్న కేరళ.. కడు పేదలు లేని రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు.

అత్యధిక జనాభా చేతిలో సంపద తగ్గి కొద్ది చేతుల్లో కేంద్రీకృతం కావడంతోనే దారిద్ర్యం పెరిగిపోతుందన్నారు. అందుకే ప్రత్యామ్నాయ రాజకీయాలు, సోషలిజం వైపు ప్రజలను ప్రయాణం చేసేందుకు ఉద్యమించాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్, రాష్ట్ర కమిటి సభ్యులు జయలక్ష్మి, స్కైలాబ్‌బాబు, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్‌రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, జగన్, కడియాల మోహన్ తధితరులు పాల్గొన్నారు.

స్వకుల వివాహాలు దేశ అభివద్ధికి ఆటంకమే : తమ్మినేని

స్వకుల వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకమేనని, కుల మతాంతర వివాహాలు చట్టబద్ధమైనని, వివాహమనేది సహజీవన ఒప్పందమని ప్రభుత్వం, పౌరసమాజం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అప్పనపల్లి వైట్ హౌజ్ కన్వెన్షన్ హాల్‌లో బెంగాల్‌కు చెందిన అనురూపకు తెలంగాణ మహబూబ్‌నగర్‌కు చెందిన ముకేశ్ రాజుతో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆదర్శ వివాహం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. నేటి యువతరం కులం కంటే గుణం గొప్పదై, మతం కంటే మానవత్వం గొప్పదై ఆలోచించాలని చెప్పారు. భారతదేశం ఆధునికత వైపు అడుగులు వేయాలని, ఆదర్శ వివాహాలు చేసుకున్న వారు సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు.

ఫతేనగర్‌లో గంజాయి పట్టివేత

- రెండు కేసుల్లో తొమ్మిది మందిపై కేసు నమోదు
- ఒక మహిళ అరెస్టు, పరారీలో మిగితా నిందితులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఫతేనగర్‌లో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ నిల్వ, విక్రయంపై అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్ 'ఏ' బృందం బాలానగర్ ఎక్సైజ్ పోలీసులతో కలిసి ఆదివారం రాత్రి సంయుక్తంగా దాడులు నిర్వహించింది. ఈ ఘటనకు సంబంధించి రెండు గ్రూపులకు చెందిన నిందితులపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశారు.

మొదటి కేసులో 2.1.054 కిలోల గంజాయి సీజ్ చేశారు. ఈ కేసులో నలుగురిపై కేసు నమోదు చేయగా, ఫతేనగర్‌కు చెందిన కె. రాఖీ దేవి అనే మహిళా పెడ్లర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురు నిందితులు కాళీవాల వరలక్ష్మి అలియాస్ వరమ్మ, కాళీవాలన్ అలియాస్ సుదర్శన్ (పెడ్లర్లు), ఎస్లీ కవిత (సప్లయర్) పరారీలో ఉన్నారు. ఇక రెండో కేసులో 1.054 కిలోల ఎండు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదుగురిపై కేసు నమోదు చేశారు. శక్తి రోజా, శక్తి రాశి, శక్తి మల్లికార్జున్, శక్తి భూమిక, శక్తి రూపేష్ అలియాస్ విఘ్నేష్ కుమార్ పరారీలో ఉన్నారు. ఒడిశా నుంచి గంజాయి కొనుగోలు చేసి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి ఫతేనగర్ పరిసర ప్రాంతాల్లోని వినియోగదారులకు విక్రయిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. అరెస్టు చేసిన నిందితురాలు, స్వాధీనం చేసుకున్న గంజాయి, ఇతర వస్తువులతో పాటు కేసు పత్రాలను తదుపరి దర్యాప్తు నిమిత్తం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, బాలానగర్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్టు అధికారులు తెలిపారు.

సిఎస్ఐఎ ఫేస్ 1 కొత్త కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఎస్ దస్తగిరి రెడ్డి
- ఉపాధ్యక్షులుగా బసంత్ గుప్తా
- చర్లపల్లి పారిశ్రామికవాడ అభివృద్ధే లక్ష్యం..!

ప్రజాశక్తి - హైదరాబాద్

చర్లపల్లి స్మాల్ ఇండస్ట్రీ అసోసియేషన్ ఫేస్1 నూతన కమిటీ ఎన్నికయ్యింది. పారిశ్రామికవాడ అభివృద్దే తమ ప్రాధాన్య లక్ష్యమని 2025-28 ఎన్నికల్లో గెలుపొందిన సిఎస్ఐఎ ఫేస్1 నూతన కమిటీ సభ్యులు ప్రకటించారు. చిన్న తరహా పరిశ్రమల ఎన్నికలలో పెన్ ప్యానెల్ అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం పెన్ ప్యానెల్ విజయం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. నూతన మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఎస్.దస్తగిరి రెడ్డి (పూరోషీల్డ్ ఎక్విప్మెంట్స్), ఉపాధ్యక్షుడిగా ఎన్ బసంత్ గుప్తా (సిటీ ఇంజినీరింగ్ కార్పొరేషన్, ఫాల్కన్ పంప్స్), కార్యదర్శిగా జి హనుమాన్ ప్రసాద్ (లక్ష్మీ ఇండస్ట్రీస్), సంయుక్త కార్యదర్శిగా కె.కె. రాజు (దేవి సిలికాన్ రబ్బర్), కోశాధికారిగా కె.అరుణా కుమారి (హరిధ ఇండస్ట్రీస్), ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కె.రవిబాబు (ఐ కాప్ ఇండస్ట్రీస్) ఎం.ఎ. శ్రీనివాసరావు (శ్రీ సాయి బాలాజీ ఇండస్ట్రీస్), పి శ్రీనివాసరావు (రైలోన్ ఇండస్ట్రియల్ సప్లయర్స్) జె.శేషవతి (హైటెక్ హైడ్రాలిక్ ఇంజనీరర్స్) ఎం.గౌరవ్ భట్ (సుస్వాగత్ ఇండస్ట్రీస్) ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. బసంత్ గుప్తా మాట్లాడుతూ.. ఎన్నికలో ఐక్యంగా మద్దతు తెలిపిన పరిశ్రమల యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకానికి ఫేజ్-1 పరిశ్రమల యజమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవికి తనను ఎన్నుకోవడం తర బాధ్యతను మరింత పెంచిందన్నారు. పరిశ్రమల యజమానులు పెన్, ప్యానెల్కు చూపిన విశ్వాసానికి ధన్యవాదాలు తెలిపారు. ఫేజ్-1 పారిశ్రామికవాడ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కట్టుబడి పని చేస్తామని బసంత్ గుప్తా హామీ ఇచ్చారు.. డ్రయినేజీ, రోడ్లు, వీధి దీపాలు, భద్రతా తదితర మౌలిక వసతుల చర్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు. పారిశ్రామిక వాడను మరింత అభివద్ధి దిశగా నడిపేందుకు సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకం

- ఆదిలాబాద్‌లోని సిసిఐ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పత్తి రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ పత్తి రైతుల సంఘం, టిఎజిఎస్, టిఎవిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సిసిఐ ఆదిలాబాద్ బ్రాంచ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిసిఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సిసిఐ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడం విరమించుకోవాలని హెచ్చరించారు. తేమ శాతంతో సంబంధం లేకుండా సిసిఐ రైతుల పత్తి పంటను కొనుగోలు చేయాలని కోరారు. రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైనా స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం సుంకాన్ని ఎత్తివేయడాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డిజిటల్ విశ్వవిద్యాలయంగా అంబేద్కర్ వర్సిటీ

- ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటు
- నేడు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ (ఐడియా)ను స్థాపించడానికి కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సిఒఎల్)తో ఒక మైలురాయి అవగాహన ఒప్పందంపై హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఎఒయు) సంతకం చేయనుంది. ఈ అవగాహన ఒప్పందంపై నవంబర్ 18న ఉదయం 10.30 గంటలకు బిఆర్ఎఒయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు, సిఇఒ ప్రొఫెసర్ పీటర్ స్కాట్ అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సమక్షంలో సంతకం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక భాగస్వామ్యంతో ఓపెన్ యూనివర్సిటీ ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఎదగడానికి ముందడుగు వేస్తోంది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడియా అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ప్రధాన చొరవతో టెక్నాలజీ-ఎనేబుల్డ్ లెర్నింగ్, కృత్రిమ మేథస్సులో మైక్రో-క్రెడెన్షియల్స్ ద్వారా ఫ్యాకల్టీ అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ బ్లూప్రింట్‌ను రూపొందించడం, వర్చువల్ ల్యాబ్‌లకు మద్దతు, ప్రాంతీయ డిజిటల్-లెర్నింగ్ కన్సార్టియం తదితరాలు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రయత్నాలతో నాణ్యమైన విద్యను అందుబాటులోకి విశ్వవిద్యాలయం తేనుంది. విద్యావేత్తలు, అభ్యాసకులను శక్తివంతం చేయనుంది.

ప్రొఫెసర్ పీటర్ స్కాట్ నవంబర్ 18న ఓపెన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత ఆధారిత విద్యను అభివృద్ధి చేయడంలో దశాబ్దాల పాటు సుదీర్ఘమైన అనుభవాన్ని ప్రొఫెసర్ స్కాట్ కలిగి ఉన్నారు. ప్రభుత్వాధినేతలచే స్థాపించబడిన కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్, ఓపెన్ లెర్నింగ్, టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను విస్తృతం చేయడానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వ సంస్థ. 1987లో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో, ముఖ్యంగా సమగ్రమైన, సమానమైన జీవితకాల అభ్యాస లక్ష్యాలతో ఇది పని చేస్తుంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దార్శనికతను ప్రతిబింబిస్తూ, విద్యలో డిజిటల్ పరివర్తన, సామాజిక న్యాయం పట్ల ఓపెన్ యూనివర్సిటీ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది. సిఒఎల్ మద్దతుతో భారతదేశ డిజిటల్ విద్యా ఉద్యమానికి నాయకత్వం వహించడానికి ఓపెన్ యూనివర్సిటీ సిద్ధమవుతోందని విశ్వవిద్యాలయ విసి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి వెల్లడించారు.

రెండోసారి ఎసిబికి చిక్కిన సివిల్ సప్లయ్ డిటి

- ఎవరైనా లంచాలు అడిగితే 1064 నెంబర్‌కు ఫోన్ చేయండి
- ఎసిబి డిఎస్‌పి రమేశ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని ఓ రేషన్ షాపు డీలర్ నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటూ డీలర్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు శబరీష్ ఎసిబికి పట్టుపడ్డాడు. శబరీష్ ఇచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ యాకుబ్ పాషా, ఈ పాస్ టెక్నీషియన్ అసిస్టెంట్ ఎ.విజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎసిబి డిఎస్‌పి వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రేషన్ షాపులో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ యాకుబ్ పాషా తనిఖీ చేశారు. స్టాక్ తక్కువగా ఉందని గమనించారు. రూ.30 వేలు ఇవ్వాలని సంబంధిత డీలర్‌ను అడిగారు. అంత మొత్తం ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ కనికరించలేదు. శబరీష్ కూడా రూ.30 వేలు ఇవ్వాలని ఒత్తిడి చేశారు. తనవద్ద అంత డబ్బు లేకపోవడంతో రేషన్ డీలర్ ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో జగదాంబ సెంటర్‌లోని శబరీష్‌కు చెందిన ఓ షాపులో రేషన్ డీలర్ రూ.30 వేలు లంచం ఇస్తుండగా పట్టుపడినట్టు తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడిని తహసీల్దార్ కార్యాలయానికి తరలించి విచారించగా సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ యాకుబ్ పాషా, ఈ పాస్ టెక్నీషియన్ అసిస్టెంట్ ఎ.విజయ్ ఒత్తిడి మేరకే లంచం అడిగినట్టు ఒప్పుకున్నారు. మహమ్మద్ యాకుబ్ పాషా గతంలో 2011లో కొణిజర్లలో లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కారని తెలిపారు. ఎవరైనా లంచాలు అడిగితే 1064 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎసిబి డిఎస్‌పి రమేశ్ తెలిపారు.

గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్‌లో హైడ్రా కూల్చివేతలు

- హైకోర్టు ఆదేశాలతో చర్యలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్వకుల వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకమేనని, కుల మతాంతర వివాహాలు చట్టబద్ధమైనని, వివాహమనేది సహజీవన ఒప్పందమని ప్రభుత్వం, పౌరసమాజం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అప్పనపల్లి వైట్ హౌజ్ కన్వెన్షన్ హాల్‌లో బెంగాల్‌కు చెందిన అనురూపకు తెలంగాణ మహబూబ్‌నగర్‌కు చెందిన ముకేశ్ రాజుతో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆదర్శ వివాహం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. నేటి యువతరం కులం కంటే గుణం గొప్పదై, మతం కంటే మానవత్వం గొప్పదై ఆలోచించాలని చెప్పారు. భారతదేశం ఆధునికత వైపు అడుగులు వేయాలని, ఆదర్శ వివాహాలు చేసుకున్న వారు సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు.

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్‌లో హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా మరోసారి సోమవారం కూల్చివేతలు చేపట్టింది. హైడ్రా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే అవుట్‌లో సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధరరావు ఆక్రమణలపై పలువురు బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం గత మంగళవారం సంధ్యా శ్రీధర్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రహదారులు ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టడాన్ని సీరియస్‌గా పరిగణించింది. మొత్తం 20 ఎకరాల పరిధిలో వేసిన లే అవుట్‌లో 162 వరకు ప్లాట్లుండగా.. అందులోని మెజార్టీ ప్లాట్లు తనవే అనే ఉద్దేశ్యంతో రహదారులు, పార్కులు ఆక్రమిస్తే వ్యవస్థలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించింది. హైడ్రా అందుకే ఆక్రమణలను తొలగించిందని పేర్కొంది. ఒకసారి లే అవుట్ వేస్తే.. అదే కొనసాగుతుందని స్పష్టం చేసింది.

సంధ్యా శ్రీధర్‌రావు రహదారుల ఆక్రమణలను ఇటీవల హైడ్రా తొలగించిన విషయం తెలిసిందే. ఈ విషయమై సంధ్యా శ్రీధరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బాధిత ప్లాట్ యజమానులు కూడా వారి గోడును హైకోర్టుకు విన్నవించుకున్నారు. లే అవుట్‌లో సరిహద్దులన్నీ చెరిపేసి ఇష్టానుసారం నిర్మాణాలు చేపడుతున్నారని సంధ్యా శ్రీధర్‌రావుపై ఫిర్యాదు చేశారు. ఎక్కువ ప్లాట్లు కొని.. తమను భయపెట్టి మిగతావి కూడా సొంతం చేసుకోవాలని శ్రీధరరావు ప్రయత్నించారని బాధితులు న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఎక్కువ ప్లాట్లు తనవే ఉన్నాయని.. లే అవుట్‌లోని రహదారులు, ఆ పక్కనే ఉన్న తమ ప్లాట్లు, పార్కులు సరిహద్దులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టారని హైకోర్టుకు తెలిపారు. ఇదేమని అడిగితే తమపై దాడి చేసేవారని బాధితులు వాపోయారు. ఓ ప్లాట్ యజమానురాలిపై దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు కూడా పెట్టారని సంధ్యా శ్రీధర్‌రావుపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఇందుకు గాను సంధ్య శ్రీధర్‌రావుకు రూ.10 లక్షలు సుప్రీంకోర్టు ఫైన్ విధించిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తమ ప్లాట్లు చూడటానికి కూడా వీలు లేకుండా చేశారని వాపోయారు. నేరుగా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సమయంలో తాము హైడ్రాను ఆశ్రయించామని బాధితులు తెలిపారు. హైడ్రా అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి, రహదారుల ఆక్రమణలను నిర్ధారించాక చర్యలు తీసుకున్నారని చెప్పారు. తమ ఇబ్బందులు కోర్టుకు విన్నవించుకోవడానికే.. తాము ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యామని చెప్పారు. బాధితుల ఫిర్యాదులన్నీ విన్నాక జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఇప్పటికే రహదారుల పునరుద్ధరణకు తాము హైడ్రాకు సూచించామని బాధితులకు తెలిపారు. అందులోని ప్లాట్ల యజమానులకు అండగా హైకోర్టు ఉంటుందని ధైర్యం చెప్పారు. లే అవుట్‌లోని రహదారులను, పార్కులను పునరుద్ధరించాలని హైడ్రాకు హైకోర్టు మరోసారి సూచించింది. ఫైనల్ హియరింగ్ కోసం ఈ నెల 18వ తేదీకి కేసును వాయిదా వేసింది. ఈ నేపథ్యంలోనే హైడ్రా సోమవారం ఉదయమే కూల్చివేతలు చేపట్టింది. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే అవుట్‌లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. అనుమతులు లేని షెడ్స్‌ను తొలగించింది.

కేసులున్న కంపెనీకి రూ.కోట్ల కాంట్రాక్టులా?

- బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఇన్సాల్వెన్సీ కేసులు ఉన్న కంపెనీకి రూ.కోట్ల కాంట్రాక్టులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టబెట్టడంపై అనేక అనుమానాలున్నాయని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ చెప్పారు. కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ సంస్థతో సిఎంకు అనుబంధం ఏంటో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కెఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ సంస్థకు అసాధారణ ప్రాధాన్యత ఇస్తూ భారీ స్థాయిలో కాంట్రాక్టులను కట్టబెట్టిందని ఆరోపించారు. ఈ సంస్థకు ఇన్సాల్వెన్సీ, బ్యాంక్రప్సీ సంబంధిత కేసులున్న నేపథ్యంలో కూడా వరుసగా రూ.కోట్ల ప్రాజెక్టులు ఇవ్వడంతో ప్రభుత్వంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ నెల 14న సుప్రీంకోర్టు ఈ కంపెనీకి సంబంధించిన కేసును స్వీకరించిందని గుర్తు చేశారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఒక జడ్జీపై అనుకూలంగా ఆదేశాలు ఇవ్వాలంటూ పైస్థాయి నుంచి ఒత్తిడి తెచ్చారని అన్నారు. సుప్రీం ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని చెప్పారు. తీవ్రమైన ఆర్థిక ఆరోపణలున్న ఆ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టులను కట్టబెట్టి ప్రజాప్రయోజనాలను ప్రశ్నార్థకంగా మార్చిందని అన్నారు. కొడంగల్‌లో న్యూ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ నిర్మాణానికి రూ.145 కోట్లు, వికారాబాద్ రోడ్ల నిర్మాణం కోసం రూ.185 కోట్లు, బషీరాబాద్ నుంచి మైలావర్ వరకు రోడ్ నిర్మాణానికి రూ.116 కోట్లు, పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూ.191 కోట్లు, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, సూర్యాపేటకు రూ.319 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పైప్‌లైన్ రిమైనింగ్ పనులకు రూ.168 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంట్రాక్టులను ఇచ్చారని వివరించారు. గతంలో ఈ సంస్థ సిఎం రేవంత్‌రెడ్డికి ల్యాండ్ క్రూజర్ వాహనం బహుమతిగా ఇచ్చిందని చెప్పారు. ఆ వాహనం ఆయన సోదరుడి పేరుతో రిజిస్టర్ చేశారని వివరించారు. ఈ సంస్థను రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీగా ఈడీ పేర్కొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా కాంట్రాక్టులు ఇవ్వడం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉమ్రా యాత్రికుల మరణం పట్ల కెసిఆర్ సంతాపం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణ వాసులు మరణించడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారికి సోమవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. బస్సు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సంబంధిత చర్యలు చేపట్టాలని కోరారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనీ, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

బస్సు ప్రమాదం బాధాకరం : కెటిఆర్

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు మరణించడం అత్యంత బాధాకరమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కే తారక రామారావు (కెటిఆర్) తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

కేంద్రంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి జాజుల వినతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిసి రిజర్వేషన్ల పెంపునకు కేంద్రంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబులతో జెఎసి నాయకులతో కలిసి ఆయన సమావేశమయ్యారు.

అనంతరం ఆయన సచివాలయం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. క్యాబినెట్ సమావేశంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లే తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లు ప్రకటించకుండా క్యాబినెట్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇండియా కూటమి తరపున కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుంటే బిజెపిని మొదటి దోషిగా భావిస్తామని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను నిలబెట్టుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు.

విద్యుత్ శాఖ కార్యాలయంలో మందు పార్టీ

- జగిత్యాలలో ముగ్గురు అసిస్టెంట్ లైన్‌మెన్ల సస్పెన్షన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయ స్టాఫ్ రూమ్‌లో ముగ్గురు అసిస్టెంట్ లైన్‌మెన్లు మందు పార్టీ చేసుకోగా అధికారులు చర్యలు తీసుకున్నారు. అసిస్టెంట్ లైన్‌మెన్లు ఎ.ప్రభాకర్, జి బాలకృష్ణ, వి రాజశేఖర్ మందు పార్టీ చేసుకున్నట్టు విచారణలో నిర్ధారణ అయినందున వారిని సస్పెండ్ చేసినట్టు జగిత్యాల డివిజినల్ ఇంజనీర్ గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాలలో శనివారం రాత్రి విద్యుత్ సబ్ స్టేషన్‌లో ముగ్గురు అసిస్టెంట్ లైన్‌మెన్‌లు మద్యం పార్టీ చేసుకున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహించడం తప్ప ఎలాంటి విందులు, వినోదాలు చేసుకోవడం నిషేధం. అయినా విద్యుత్ సిబ్బంది విద్యుత్ సబ్ స్టేషన్‌లోనే మద్యం పార్టీ చేసుకోవడం విద్యుత్ శాఖతో పాటు జిల్లాలో కలకలం రేపింది. సంచలనంగా మారిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆ ముగ్గురిని సస్పెండ్ చేశారు.